# ఫినిషింగ్ టచ్



మధుబాబు

# ఫినిషింగ్ టచ్

రచన

మధుబాబు

Finishing Touch
By
MADHU BAABU

Published by:
SRI SRINIVASA PUBLICATIONS
AT Agraharam, Guntur- 522 004
Phone; 0863- 2357945

Edition: 2008

Cover Design:
N.V. Ramana

This book is digitized and brought to you by Kinige Digital Technologies Pvt. Ltd.

Visit Kinige at www.kinige.com

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# ఫినిషింగ్ టచ్

"అరవటానికి ప్రయత్నించినా, అల్లరి చేయటానికి చూసినా, నీ పని ఫినిష్ అయిపోతుంది."

నల్లగా నిగనిగ మెరుస్తున్న నాటు పిస్టల్ నొకదాన్ని వాత్సవ నడుముకు ఆనిస్తూ రహస్యంగా అతని చెవిలో ఊదాడు ఒక వ్యక్తి.

తాండూర్ రైల్వేస్టేషన్ ఎదుట ఒక టీ బంక్ దగ్గిర నిలబడి వున్నాడు వాత్సవ. అటువంటి సిచ్యుయేషన్ ఏదో ఒకటి ఎదురుపడుతుందని అనుకుంటూనే వున్నాడతను. ఎంత అనుకున్నా, ఎంతగా ప్రిపేర్ అవుతున్నా, ఉలిక్కిపడకుండా వుండలేకపోయాడు నాటు పిస్టల్ నడుముకు అనుకునేసరికి.

"టీ బంక్‌లో వాళ్ళు మనవంకే చూస్తున్నారు. వాళ్ళకు అనుమానం రాకుండా అవతలికి నడువ్. పిచ్చివేషాలు వేస్తే ప్రాణాలు పోతాయని మరో సారి చెప్పాల్సిన అవసరం లేదనే అనుకుంటున్నాను" పిస్టల్‌తో వాత్సవ నడుముమీద మరికొంచెం బలంగా పొడుస్తూ మరోసారి హెచ్చరించాడు ఆ వ్యక్తి.

చామనఛాయలో వున్నాడతను. లావుగా కనిపించకపోయినా, యావరేజి పర్సన్స్ కంటే రెండింతలు బలం కలిగి వున్నట్లు అగుపిస్తోంది అతని వాలకం. తన చేతిలోని పిస్టల్ బయటికి కనిపించకుండా చినుగులు పడి, దుమ్ము కొట్టుకొని వున్న ఎర్రటి తుండుగుడ్డ నొకదాన్ని అడ్డుగా పట్టుకుని వున్నాడు.

తలను ప్రక్కకు తిప్పి అతని వదనారవిందాన్ని పరిశీలనగా చూసే ప్రయత్నం చేశాడు వాత్సవ. చిరునవ్వు నొకదాన్ని పెదవులమీదికి రప్పించుకుంటూ మాట్లాడేందుకు కూడా ట్రై చేశాడు.

మరింత బలంగా పొడుచుకుంది పిస్టల్. పటపటమని శబ్దం చేశాయి ఆ వ్యక్తి దంతాలు.

"అతి తెలివి చూపించవద్దని ఇందాకే చెప్పాను. ఇక చెప్పను. ఇక్కడికిక్కడే కాల్చిపారేసి నా దారిన నేను వెళ్ళిపోతాను" ఒక్కసారిగా ఎగసుకువచ్చిన ఆగ్రహాన్ని అదుపులో పెట్టుకోవటానికి ప్రయత్నిస్తూ కరుకుగా హెచ్చరించాడతను.

అతని ముఖం చూడాలనే కోరికను అర్జంటుగా మనసులోనుంచి తుడిచేసుకున్నాడు వాత్సవ. అతనితో మాట్లాడాలనే మాటను కూడా మరిచిపోయి వున్న చోటునుంచి ముందుకు కదిలాడు.

"రైల్వేస్టేషన్ అవతల నీళ్ళ టాంక్ దగ్గరికి నడువ్. ప్రక్కలకు చూడద్దు... ఎవరితోను మాటలు పెట్టుకోవద్దు" అతనికి మాత్రమే వినిపించేటట్లు అంటూ క్లోజ్‌గా ఫాలో అయ్యాడు ఆ వ్యక్తి.

బుద్ధిమంతుడిలా నడిచాడు వాత్సవ. రైల్వేస్టేషన్‌కి నాలుగువందల గజాల అవతలగా వున్న నీళ్ళటాంక్ దగ్గరికిపోయి, ఫర్దర్ ఇనస్ట్రక్షన్స్ ఏమిటన్నట్లు భుజాలు ఎగురవేశాడు.

"కళ్ళు గట్టిగా మూసుకో" ఇన్‌స్ట్రక్ట్ చేశాడు వ్యక్తి.

కళ్ళు మూసుకున్నాడు వాత్సవ. కనురెప్పల సందుల్లోనుంచి చుట్టూ చూడటానికి ప్రయత్నించేలోపుగానే, నీళ్ళటాంక్ చాటునుంచి వేగంగా వచ్చి అతనిముందు ఆగిందొక జట్కాబండి.

బలమైన బాహువులు నాలుగు బయటికి వచ్చాయి బండి వెనుక భాగంలోనుంచి, ఏం జరుగుతున్నదో అతనికి అర్థం అయ్యేలోపుగానే అతన్ని లోపలికి లాగి కూర్చోబెట్టాయి.

"పోనీ... త్వరగా పోనీ... పోనీ..." అర్జంటుగా ఆజ్ఞలు జారీ చేస్తూ ఒక్క గంతులో బండి ఎక్కాడు వాత్సవను తీసుకొచ్చిన వ్యక్తి.

రెండుమూరల పొడుగున్న పెదురుచువ్వతో బండిని లాగే గుర్రం నడుముమీద బలంగా కొట్టాడు జట్కా డ్రయివర్.

పెద్దగా సకిలించిందా గుర్రం. ముందుకాళ్ళతో రెండు చిందులుతొక్కి పరుగు అందుకున్నది. వెంటనే కళ్ళు తెరిచాడు వాత్సవ. బండిలో వున్నవారందర్నీ పట్టి పట్టి చూడబోతుండగా రోడ్డుమీది గోతుల్లో పడి కిరకిరలాడాయి జట్కా చక్రాలు. లూజ్‌గా వుంది కాబోలు అటూ యిటూ వైల్డ్‌గా వూగింది పెదురుతడికతో చేసిన దాని టాప్.

తూలి ప్రక్కకు పడిపోకుండా ఒకళ్ళనొకళ్ళు గట్టిగా పట్టుకున్నారు అందులోని వ్యక్తులు. రోడ్డుమీది గోతుల్ని, అటువంటి గోతుల్ని కలిగివున్న ఆ రోడ్డుని, ఆ రోడ్డుమీద ప్రయాణం చేయవలసివచ్చిన తమ ఖర్మల్ని ఇష్టం వచ్చినట్లు తిట్టుకున్నారు.

వాళ్ళు ఉపయోగిస్తున్న పదజాలాన్ని, వారి ఉచ్చారణ వైవిధ్యాన్ని బట్టి ఎక్కడినుంచి వచ్చారో తెలుసుకోవటానికి ట్రై చేశాడు వాత్సవ. వారి తెలివితేటల్ని కూడా అంచనా వేద్దామనుకున్నాడు.

అంతలోనే అతని భుజాల్ని గట్టిగా పట్టుకున్నాడు పిస్టల్ వ్యక్తి. అంతవరకూ పిస్టల్ మీద కప్పివుంచిన ఎర్ర తుండుగుడ్డను తీసి, వాత్సవ కళ్ళకు గంతలు కట్టమని తన సహచరులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాడు.

అతనితోపాటు మరో ముగ్గురు వ్యక్తులు వున్నారు బండిలో. పెదురు చువ్వను కొరడా మాదిరిగా ఝుళిపిస్తూ బండిని నడుపుతున్నాడు ఒకతను. రోడ్డుమీది గోతుల్ని తిట్టుకోవటం మాని ఎర్ర తుండుగుడ్డతో వాత్సవ కళ్ళు కనిపించకుండా గట్టిగా అడ్డుకట్టారు మిగిలిన ఇద్దరూ.

వారిలో ఒకతని కుడి మణికట్టుమీద రెండు అంగుళాల కత్తిగాటు వుంది. రెండోవ్యక్తి బీడీలు చాలా ఎక్కువగా కాలుస్తాడు కాబోలు చిక్కటి పసుపురంగులో వున్నాయి గోళ్ళు. వాంతి వచ్చేటట్లు దారుణంగా తెలుస్తోంది బీడీల వాసన.

"డబ్బు తీసుకువచ్చావా?"

కళ్ళకు గంతలు కట్టటం పూర్తిఅయిన మరుక్షణం వాత్సవను ప్రశ్నించాడు పిస్టల్ వ్యక్తి.

పాంటు బేక్ పాకెట్‌లో నుంచి చిన్న ఎన్వలప్‌ని బయటికి తీశాడు వాత్సవ.

ఆశగా చేతిని జాచి దాన్ని అందుకోబోయిన తన సహచరులనిద్దర్నీ నోటికి వచ్చిన తిట్లు ఇష్టం వచ్చినట్లు తిడుతూ వెనక్కి నెట్టాడు పిస్టల్ వ్యక్తి.

"ఏమిటది? ఏముందా కవర్‌లో?" వాత్సవవైపు తిరుగుతూ కఠినంగా అడిగాడు.

"వెయ్యిరూపాయలు వున్నాయి ఇందులో. కంటాక్ట్ చేయగానే నన్ను కలుసుకోవటానికి అంగీకరించినందుకు కృతజ్ఞతాపూర్వకంగా మీకు యిస్తున్నాను... తీసుకోండి" ఎన్వలప్‌ని మరికొంచెం ముందుకు జాస్తూ అన్నాడు వాత్సవ.

"వెయ్యిరూపాయలా? ముష్టి వేస్తున్నావా? పదిలక్షలు అడిగాము మేము. ఈ రోజు నాలుగు గంటలకల్లా పదిలక్షల రూపాయలు యివ్వకపోతే మీ మనిషిని చంపి శవాన్ని మీకు పంపిస్తామని హెచ్చరించాము. అవునా, కాదా?" తుప్పు పట్టిన ఇనుపగొలుసులు ఒకదానితో ఒకటి రాసుకుంటున్నట్లు వికృతంగా అడుగుతూ వాత్సవ ముఖానికి పిస్టల్‌ని ఆనించాడు ఆ వ్యక్తి.

రాష్ట్రంలో వున్న పబ్లిసిటీ కంపెనీలన్నిటిలోకి అతి పెద్దదయిన సాగర్ ఎడ్వర్టయిజర్స్ అధినేత చంద్రశేఖర్‌ని కిడ్నాప్ చేశారు వాళ్ళు. అతన్ని వదిలిపెట్టటానికి పదిలక్షలు డిమాండ్ చేస్తున్నారు.

పదిలక్షల రూపాయలు చెల్లించటం సాగర్ ఎడ్వర్‌టైజర్స్‌కి ఏమంత కష్టమైన పనికాదు. కాని, సొమ్ము ముట్టిన తరువాత వాళ్ళు చంద్రశేఖర్‌ని వదిలిపెడ్తారని నమ్మకం ఏమిటి? అడగగానే అంత డబ్బు ఇవ్వగలిగినవాళ్ళు మరికొంత ఇవ్వవచ్చనే ఆశతో కథను తిరిగి మొదటికి తీసుకువస్తే?

కనురెప్పల్ని అల్లల్లాడించి తుండుగుడ్డలో వున్న ఒక చినుగును పట్టుకోగలిగాడు వాత్సవ. అందులోనించి ఆ వ్యక్తి ముఖం చూస్తూ, "చంద్రశేఖర్ నడుపుతున్న కంపెనీ ప్రస్తుతం నష్టాల్లో వున్నది. బయటినుంచి చూస్తే అట్టహాసంగా కనిపిస్తోంది కాని, లోలోపల అంతా శూన్యమయిపోయింది. కంపెనీలో పనిచేసే వాళ్ళకే జీతాలు యిచ్చి నాలుగు నెలలు అయింది..." అన్నాడు.

"కట్టుకథలు చెపితే నమ్మి వూరుకోవటానికి మేము వెర్రివాళ్ళం కాదు. డబ్బు తీసుకువస్తానని చెప్పి వట్టి చేతులతో వచ్చిన నిన్ను ఇక్కడికిక్కడే నరికి పోగులు పెడతాము. చంద్రశేఖర్‌ని వదిలి పెట్టాలంటే పది లక్షలు చాలవనీ, మరో నాలుగు లక్షలు కావాలనీ అతని భార్యకు కబురు చేస్తాము..." పిస్టల్‌ని పైకి ఎత్తుతూ కర్కశంగా అన్నాడు మొదటి వ్యక్తి.

అలాగే మాటలు పెంచుకుంటూ పోతుంటే పరిస్థితి చేతులు దాటటం తప్పనిసరి అని గ్రహించి ఎంతో మర్యాదగా చేతులు జోడించాడు వాత్సవ.

"మీరు పంపిన మెస్సేజిని చదవగానే మీ శక్తియుక్తుల్ని అర్థం చేసుకొన్నది చంద్రశేఖర్ భార్య. తన వంటిమీది బంగారాన్ని అమ్మి ఆరు లక్షల యాభై వేలు రెడీ చేసింది" అవతలి మనిషి ఆత్రపడకుండా మృదువుగా అసలు విషయంలోకి వచ్చాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1274](http://kinige.com/kbook.php?id=1274)**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=20](http://kinige.com/kbrowse.php?via=author&id=20)**